Registered No. HSE/49. [Price : Rs.2-00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 25] AMARAVATI, FRIDAY, 24th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS
## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 24th March, 2023.

## L. A. Bill No. 25 of 2023

**AN ACT FURTHER TO AMEND THE AHDHRA PRADESH LOKAYUKTA ACT, 1983.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy fourth year of the Republic of India, as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Lokayukta (Amendment) Act, 2023.

(2) It shall come into force on such date as the Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Lokayukta Act, 1983, for clause (c) of proviso to sub-section (1) of section 3, the following shall be substituted, namely,-

"(c) the Upa-Lokayukta shall be appointed from among a retired District Judge or any Advocate who has had 25 years of standing in the High Court, duly selected by the selection Committee with the Chief Minister of the State as Chairperson; the Speaker of the Legislative . Assembly; the Chairperson of the Legislative Council and the Leader of the Opposition in the Legislative Assembly as Members.".

## STATEMENT OF OBJECTS AND REASONS

sub-section (1) (c) of Section 3 of Andhra Pradesh Lokayukta Act, 1983 provides that the Upa-Lokayukta shall be appointed from among the District Judges of Grade-1, out of a panel of five names forwarded by the Chief Justice of the High Court of Andhra Pradesh. Thus, this clause has provided for appointment of District Judges of Grade-1 who are in service.

After bifurcation of the State, the post of Upa-Lokayukta or Upa-Lokayuktashas been vacant till date due to non- availability of sufficient number of District Judges Grade-1 suitable for the post of Upa-Lokayukta.

The Registrar of Lokayukta has, in-connection with appointment of Upa-Lokayukta, informed that there has been gradual increase in filing of complaints by the public, and the Institution need to go through these complaints in-detail and with detailed investigation. Hence, he has informed that there is a need for filling up of the post of Upa-Lokayukta.

Further, as observed by the Registrar, Institution of Lokayukta in-service District Judges Grade-I are not much available for appointment of Upa- Lokayukta, and the Hon'ble High Court has more number of pending cases, hence would not in a position to spare the services of their District Judges Grade-I.

The proposed change to the method of appointment will enhance the scope for availability of more number of suitable candidates for the post of Upa -Lokayukta, hence the post could be filled up regularly without keeping it vacant for longer periods.

This decision will fulfill the need of the filling up of the post of Upa-Lokayukta for meeting the increasing work load, thereby the rate of disposal of the complaints in time and with more effectiveness and also enhance the scope for availability of more number of suitable candidates for filling up of the post of Upa-Lokayukta. The Institution of Lokayukta will function with full strength in attending the cause of the public interest.

This Bill seeks effect to the above decision.

Y.S. Jagan Mohan Reddy
Chief Minister

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notification issued, which is intended to cover matters mostly of the procedural in nature is to be laid on the table of the both, houses of the State Legislature and mil be subject to any modifications made by the Legislature,

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

Y.S. Jagan Mohan Reddy
Chief Minister

**MEMORANDUM UNDER RULE 95 OFTHE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

The Andhra Pradesh Lokayukta (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

Y.S. Jagan Mohan Reddy
Chief Minister

P. BALAKRISHNAMACHARYULU,
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 24వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 25వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము, 1983ని ఇంకనూ సవరించుటకైన బిల్లు .**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) చట్టము, 2023 అను పేర్కొనవచ్చును.

(2) ఇది ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

3వ పరిచ్ఛేదమునకు సవరణ.

1983లోని 11వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము, 1983లోని 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)కి గల వినాయింపులోని ఖండము (సి)కి బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(సి) ఉద్యోగ విరమణ చేసిన జిల్లా న్యాయమూర్తుల నుండి లేదా ఉన్నత న్యాయస్థానములో 25 సంవత్సరముల అనుభవము కలిగియున్న ఎవరేని న్యాయవాదిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఛైర్‌పర్సన్‌గా, శాసనసభ స్పీకర్, శాసన పరిషత్తు ఛైర్‌పర్సన్ మరియు శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు సభ్యులుగా ఉన్న ఎంపిక కమిటీ ద్వారా తగురీతిగా ఎంపిక చేయబడినవారు ఉప-లోకాయుక్తగా నియమించబడవలెను.".

## ఉద్దేశాలు - కారణాలు

గ్రేడ్-I జిల్లా న్యాయమూర్తులలో నుండి ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయమూర్తి పంపిన ఐదుగురి పేర్లు ఉన్న జాబితా నుండి ఉప-లోకాయుక్త నియమించబడవలెనని, ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త చట్టము, 1983లోని 3వ పరిచ్ఛేదపు, ఉప-పరిచ్ఛేదము (1)(సి) నిబంధిస్తున్నది. ఆ ప్రకారంగా, సర్వీసులో ఉన్న గ్రేడ్-I జిల్లా న్యాయమూర్తులు నియమించబడవలెనని ఈ ఖండము నిబంధిస్తున్నది.

రాష్ట్ర విభజన తరువాత, ఉప-లోకాయుక్త పదవికి యోగ్యులైన గ్రేడ్-I జిల్లా న్యాయమూర్తుల సంఖ్య తగినంతగా లభించని కారణంగా నేటివరకు ఉప-లోకాయుక్త పదవి లేదా ఉప-లోకాయుక్తలు ఖాళీగా ఉన్నాయి.

ప్రజల నుండి ఫిర్యాదులు దాఖలు చేయడం క్రమక్రమంగా పెరుగుతున్నదని, సంస్థ ఈ ఫిర్యాదులను వివరంగా పరిశీలించి సవివరమైన దర్యాప్తు చేయవలసియున్న అవసరమున్నదని ఉప-లోకాయుక్త నియామకమునకు సంబంధించి లోకాయుక్త రిజిస్ట్రార్ తెలిపారు. అందువలన ఉప-లోకాయుక్త పదవిని భర్తీ చేయవలసిన అవసరమున్నదని ఆయన తెలిపారు.

ఇంకనూ, ఉప-లోకాయుక్తగా నియమించుటకు సర్వీసులో ఉన్న గ్రేడ్-I జిల్లా న్యాయమూర్తులు ఎక్కువ మంది లభ్యమగుటలేదని మరియు ఉన్నత న్యాయస్థానములో ఎక్కువ సంఖ్యలో కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అందువలన గ్రేడ్-I జిల్లా న్యాయమూర్తుల సర్వీసులను కేటాయించే స్థితిలో వారు లేరని లోకాయుక్త సంస్థ యొక్క రిజిస్ట్రార్ అభిప్రాయపడినారు.

నియామక పద్ధతికి ప్రతిపాదించిన మార్పు ఉప-లోకాయుక్త పదవికి యోగ్యులైన అభ్యర్థుల సంఖ్య లభ్యత పరిధిని అధికం చేస్తుంది. అందువలన పదవిని ఎక్కువ కాలం ఖాళీగా ఉంచకుండా క్రమం తప్పకుండా భర్తీ చేయవచ్చును.

ఈ నిర్ణయము, పెరుగుతున్న పని భారాన్ని ఎదుర్కోవడానికి ఉప-లోకాయుక్త పదవిని భర్తీచేయు అవసరమును, తద్వారా, సకాలంలో మరియు మరింత పటిష్టవంతంగా ఫిర్యాదుల పరిష్కారం రేటును మరియు ఉప-లోకాయుక్త పదవిని భర్తీ చేయడానికి యోగ్యులైన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా లభ్యమయ్యే పరిధిని కూడా అధికం చేయడాన్ని సాకారం చేస్తుంది. లోకాయుక్త సంస్థ, ప్రజా ప్రయోజనం పరిష్కారం కొరకు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుంది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుచేయుటకు ఉద్దేశిస్తున్నది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2)లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.

ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

---

వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ముఖ్యమంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.